# చైతన్య గళం

తెలుగు దిన పత్రిక








సంచిక :185 సంపుటి : 1 హైదరాబాద్ , రంగారెడ్డి, నాగర్ కర్నూల్ , మహబూబ్‌నగర్ గురువారం 08-8 -2024 వెల : .రూ. 5.00




## బీజేపీలో బీఆర్ఎస్ విలీనం దుష్ప్రచారం

ఇలాంటి వార్తల ప్రచారంపై కెటిఆర్ ఆగ్రహం

న్యాయపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరిక

07,ఆగష్టు (చైతన్యగళం-హైదరాబాద్,

తెలంగాణ రాజధాని హైదరాబాద్‌లో మరో కొత్త నగరాన్ని నిర్మిస్తానని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి దాన్నే చూపించి పెట్టుబడులు పెట్టాలని పారిశ్రామిక వేత్తలను ఆహ్వాని స్తున్నారు. ఫ్యూచర్ సిటీలో పెట్టుబడులు, వివిధ పారిశ్రామికవేత్తల అవసరాలు,

-మిగతా 2 లో



# కొత్త సిటీ లక్ష్యంగా



స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసిన ప్రాంతంలోనే నిర్మాణం

ఫ్యూచర్ సిటీని హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్‌కు దీటుగా అభివృద్ధి

తెలంగాణను నెంబర్ వన్‌లో నిలుపుదామని పిలుపు


అమెరికా పర్యటనలో దీనిపైనా సిఎం ప్రస్తావన

07,ఆగష్టు (చైతన్యగళం హైదరాబాద్,

తెలంగాణ రాజధాని హైదరాబాద్‌లో మరో కొత్త నగరాన్ని నిర్మిస్తానని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి దాన్నే చూపించి పెట్టుబడులు పెట్టాలని పారిశ్రామిక వేత్తలను ఆహ్వాని స్తున్నారు. ఫ్యూచర్ సిటీలో పెట్టుబడులు, వివిధ పారిశ్రామికవేత్తల అవసరాలు, వారి సూచనలు, ప్రభుత్వ ఆలోచనలతో సరికొత్త పారిశ్రామిక విధానం తీసుకొస్తామని రేవంత్ రెడ్డి అంటున్నారు. ఫ్యూచర్ సిటీని హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్‌కు దీటుగా అభివృద్ధి చేస్తామని చెబుతున్నారు. అత్యాధునిక

-మిగతా 2 లో

## బంగ్లాలో ఆగని హింసాకాండ



వేటాడి వెంటాడి చంపుతున్న హసీనా వ్యతిరేకులు

ఊచకోతకు గురైన 29మంది మృతదేహాల గుర్తింపు

20మంది అవామీ లీగ్ నేతలుగా గుర్తింపు

ఢాకా,

బంగ్లాదేశ్‌లో జరిగిన హింసాకాండలో ఇప్పటికే వందల మంది ప్రాణాలు కోల్పోయారు. ఇంకా కోల్పోతు న్నారు. ఆందోళన కారులు హసీనా అనుచరులను, అక్కడి హిందువులను లక్ష్యంగా చేసుకుని ఊచకోతకు దిగుతున్నారు. ఇది చాలా ఆందోళన కలిగించే విషయం

-మిగతా 2 లో

## బీమా పాలసీలపై గతంలోనూ పన్నులు

దీనిపై అనవసర రాద్దాంతం తగదన్ననిర్మలమ్మ

ఫైనాన్స్ బిల్లుకు లోక్‌సభలో ఆమోదం

న్యూఢిల్లీ,

జీవిత, ఆరోగ్య బీమా పాలసీ ప్రీమియంలపై జీఎస్టీని రద్దు చేయాలంటూ డిమాండ్లు ఊపందుకున్న వేళ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పందించారు. ఈ అంశంపై కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఆమెకు తొలుత లేఖ రాయగా.. తాజాగా ఇండియా కూటమి సభ్యులు లోక్‌సభ వేదికగా జీఎస్టీ తొలగించాలంటూ డిమాండ్ చేశారు.

-మిగతా 2 లో





## దేశంలో ఆందోళన కలిగిస్తున్న కల్తీపాలు

యూపి, కేరళ, తమిళనాట అత్యధికంగా కల్తీ

పార్లమెంటుకు వెల్లడించిన నివేదిక

న్యూఢిల్లీ,

:దేశంలో కల్తీ పాల వ్యాపారం జోరుగా సాగుతున్నది. ఉత్తరాది నుంచి దక్షిణాది రాష్ట్రాల వరకు పలు రాష్ట్రాల్లో కల్తీ పాల వ్యాపారం యథేచ్ఛగా నడుస్తున్నది. గత మూడేళ్లలో ఉత్తరప్రదేశ్, కేరళ, తమిళనాడుల్లో కల్తీ పాల విక్రయాలపై అత్యధిక కేసులు

-మిగతా 2 లో

## పాదయాత్రలో ప్రజల

# గుండె చప్పుడు విన్నా



- మీ ఆశీర్వాదంతోనే డిప్యూటీ సీఎంను అయ్యా
- ఆదిలాబాద్‌ను గుండెల్లో పెట్టి చూసుకుంటా
- త్వరలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభిస్తాం
- ఆర్థిక ఇబ్బందులున్నా హామీలు అమలు చేస్తున్నం
- ప్రతి రూపాయినీ జాగ్రత్తగా ఖర్చు పెడుతున్నం
- హామీ ఇచ్చినట్టే ధరణి బంగాళాఖాతంలో వేశాం
- నిరుద్యోగులకోసం జాబ్ క్యాలెండర్ విడుదల చేశాం
- పిప్పిరిలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

07,ఆగష్టు (చైతన్యగళం-ఆదిలాబాద్,

ప్రజా సమస్యల పరిష్కారం కోసమే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నామని చెప్పారు. ఆదిలాబాద్ జిల్లా పిప్పిరిలో రూ. 20.50 కోట్లతో పలు అభివృద్ధి

-మిగతా 2 లో



## చేనేతకు బ్రాండ్ అంబాసిడర్‌గా ఉంటా

యువత కూడా చేనేత వస్త్రాలు ధరిస్తే మంచిది

చేనేతకు జీవం పోయాల్సిన బాధ్యత అందరిదీ

డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ ప్రకటన

07,ఆగష్టు (చైతన్యగళం -విజయవాడ,

అతిపెద్ద అసంఘటిత రంగాల్లో ఒకటైన చేనేత పరిశ్రమను ఆదుకోవడానికి ఏపీ కూటమి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. బుధవారం జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. చేనేత రంగానికి

-మిగతా 2 లో

# నువ్వెప్పుడూ ఛాంపియన్‌వే




- వినేశ్ ఫొగట్‌పై అనర్హత
- ఓదారుస్తూ ప్రధాని మోడీ ప్రకటన
- పిటి ఉషతో కారణాలపై ఆరా

07,ఆగష్టు (చైతన్యగళం-న్యూఢిల్లీ,

పారిస్ ఒలింపిక్స్ రెజ్లింగ్ ఫైనల్‌కు చేరిన వినేశ్ ఫొగాట్ పతకం సాధిస్తుందని ఆశతో ఎదురుచూస్తున్న భారత అభిమానులకు షాక్ తగిలింది. 50 కేజీల విభాగంలో ఇవాళ రాత్రిఫైనల్‌లో వినేశ్ తలపడాల్సి ఉంది. ఈ క్రమంలో ఆమె బరువును చూసిన థ

-మిగతా 2 లో



# బీజేపీలో బీఆర్ఎస్ విలీనం దుష్ప్రచారం

(మొదటి తరువాయి)

వారి సూచనలు, ప్రభుత్వ ఆలోచనలతో సరికొత్త పారిశ్రామిక విధానం తీసుకొస్తామని రేవంత్ రెడ్డి అంటున్నారు. ఫ్యూచర్ సిటీని హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్‌కు దీటుగా అభివృద్ధి చేస్తామని చెబుతున్నారు. అత్యాధునిక హంగులతో కాలుష్యానికి, ట్రాఫిక్ సమస్యల్లేకుండా ఈ సిటీ నిర్మించ బోతున్నట్టు వారికి వివరిస్తున్నారు. అమెరికా పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి ముచ్చెర్లలో ఏర్పాటు చేయబోయే పోర్ట్ సిటీని ప్రచారం చేస్తున్నారు. ఇప్పుడున్న మూడు సిటీల్లో భారీగా కాలుష్యం, ట్రాఫిక్ ఇబ్బందులు ఉన్నందున చాలా కంపెనీలు రావడానికి ఇబ్బంది ఎదురవుతోంది. అందుకే నాల్గో సిటీని తెరపైకి తీసుకొచ్చిన రేవంత్ రెడ్డి పారిశ్రామికవేత్తలకు పరిచయం చేస్తున్నారు. అక్కడ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ హబ్‌తోపాటు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నట్టు పేర్కొంటున్నారు. మెడికల్, టూరిజం, స్పోర్ట్స్,సాఫ్ట్‌వేర్, ఫార్మా విభాగాలు అక్కడ ఎస్టాబ్లిష్ చేస్తామని వారికి హామీ ఇస్తున్నారు. న్యూయార్క్ లోని కాన్సులేట్ జనరల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో పారిశ్రామికవేత్తలతో రేవంత్ రెడ్డి సమావేశ మయ్యారు. ఫార్మా, బయోటెక్, ఐటీ, టెక్నాలజీ, షిప్పింగ్, ఈవీ రంగాలకు చెందిన కంపెనీ ప్రతినిధులు ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొని ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలు, వారికి కావాల్సిన ఎమినిటీస్ గురించి చర్చించారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు వచ్చే వారికి ఎలాంటి సమస్య రాకుండా చూస్తామని, కంపెనీ విస్తరణ పక్రియను కూడా సులభతరం చేస్తామని హామీ ఇచ్చారు. ఒక్క హైదరాబాద్ కాకుండా తెలంగాణలోని చాలా జిల్లాలు పారిశ్రామిక ఎదుగుదలకు అవకాశాలు ఉన్నాయని వాటిని క్లస్టర్లుగా విభజించి ప్రగతిపథంలోకి తీసుకొస్తా మన్నారు రేవంత్. అందుకే పారిశ్రామికవేత్తలంతా తెలంగాణ వస్తే కలిసికట్టుగా పని చేసి అన్నిరంగాల్లో తెలంగాణను నెంబర్ వన్‌లో నిలుపుదామని పిలుపునిచ్చారు. అనంతరం పలు కంపెనీలు తెలంగాణలో పెట్టుబడి పెట్టేందుకు ఆసక్తి చూపిస్తున్నట్టు ఒప్పందలపై సంతకాలు చేశాయి. అలాంటి వాటిలో బయో ఫ్యూయల్స్ తయారీ సంస్థ స్వచ్ఛ్ బయో ఒకటి. తెలంగాణ సెకండ్ జనరేషన్ సెల్యులోసిక్ బయో ఫ్యూయల్ ప్లాంట్‌ను ఏర్పాటుకు ఓకే చెప్పింది. తొలి దశలో వెయ్యి కోట్ల పెట్టుబడిలో ఎ÷-లాంట్ నిర్మించనున్నారు. ఈ ప్లాంట్ నిర్మాణంతో 500 మందికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఉద్యోగాలు లభించ నున్నాయి. తెలంగాణలో ఆర్సీసియం కంపెనీ తొలిసారిగా విస్తరించేందుకు ఓకే చెప్పింది. ఈ కంపెనీ రాకతో 500 మందికి ఉద్యోగ అవకాశాలు దొరబోతున్నాయి. హెచ్‌సీఏ హెల్త్‌కేర్ అనే సంస్థ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్‌ను హైదారాబాద్‌లో ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ సంస్థ ఇప్పటికే 2024 మార్చిలో ఇంక్యుబేషన్ ఫెసిలిటీని స్టార్ట్ చేసింది. ట్రైజిన్ టెక్నాలజీస్ కంపెనీ హైదరాబాద్‌లో తమ ఏఐకు సంబంధించిన ఇన్నోవేషన్ అండ్ డెలివరీ సెంటర్‌ను ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. వచ్చే మూడేళ్లలో వెయ్యి మందికిపైగా ఉద్యోగులను నియమించుకోనుంది. ఆరు నెలల్లోనే కంపెనీ వర్క్స్ ప్రారంభం కానున్నాయి.

# కొత్త సిటీ లక్ష్యంగా

(మొదటి తరువాయి)

హంగులతో కాలుష్యానికి, ట్రాఫిక్ సమస్యల్లేకుండా ఈ సిటీ నిర్మించ బోతున్నట్టు వారికి వివరిస్తున్నారు. అమెరికా పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి ముచ్చెర్లలో ఏర్పాటు చేయబోయే పోర్ట్ సిటీని ప్రచారం చేస్తున్నారు. ఇప్పుడున్న మూడు సిటీల్లో భారీగా కాలుష్యం, ట్రాఫిక్ ఇబ్బందులు ఉన్నందున చాలా కంపెనీలు రావడానికి ఇబ్బంది ఎదురవుతోంది. అందుకే నాల్గో సిటీని తెరపైకి తీసుకొచ్చిన రేవంత్ రెడ్డి పారిశ్రామికవేత్తలకు పరిచయం చేస్తున్నారు. అక్కడ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ హబ్‌తోపాటు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నట్టు పేర్కొంటున్నారు. మెడికల్, టూరిజం, స్పోర్ట్స్,సాఫ్ట్‌వేర్, ఫార్మా విభాగాలు అక్కడ ఎస్టాబ్లిష్ చేస్తామని వారికి హామీ ఇస్తున్నారు. న్యూయార్క్ లోని కాన్సులేట్ జనరల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో పారిశ్రామికవేత్తలతో రేవంత్ రెడ్డి సమావేశ మయ్యారు. ఫార్మా, బయోటెక్, ఐటీ, టెక్నాలజీ, షిప్పింగ్, ఈవీ రంగాలకు చెందిన కంపెనీ ప్రతినిధులు ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొని ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలు, వారికి కావాల్సిన ఎమినిటీస్ గురించి చర్చించారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు వచ్చే వారికి ఎలాంటి సమస్య రాకుండా చూస్తామని, కంపెనీ విస్తరణ పక్రియను కూడా సులభతరం చేస్తామని హామీ ఇచ్చారు. ఒక్క హైదరాబాద్ కాకుండా తెలంగాణలోని చాలా జిల్లాలు పారిశ్రామిక ఎదుగుదలకు అవకాశాలు ఉన్నాయని వాటిని క్లస్టర్లుగా విభజించి ప్రగతిపథంలోకి తీసుకొస్తా మన్నారు రేవంత్. అందుకే పారిశ్రామికవేత్తలంతా తెలంగాణ వస్తే కలిసికట్టుగా పని చేసి అన్నిరంగాల్లో తెలంగాణను నెంబర్ వన్‌లో నిలుపుదామని పిలుపునిచ్చారు. అనంతరం పలు కంపెనీలు తెలంగాణలో పెట్టుబడి పెట్టేందుకు ఆసక్తి చూపిస్తున్నట్టు ఒప్పందలపై సంతకాలు చేశాయి. అలాంటి వాటిలో బయో ఫ్యూయల్స్ తయారీ సంస్థ స్వచ్ఛ్ బయో ఒకటి. తెలంగాణ సెకండ్ జనరేషన్ సెల్యులోసిక్ బయో ఫ్యూయల్ ప్లాంట్‌ను ఏర్పాటుకు ఓకే చెప్పింది. తొలి దశలో వెయ్యి కోట్ల పెట్టుబడిలో ఎ÷-లాంట్ నిర్మించనున్నారు. ఈ ప్లాంట్ నిర్మాణంతో 500 మందికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఉద్యోగాలు లభించ నున్నాయి. తెలంగాణలో ఆర్సీసియం కంపెనీ తొలిసారిగా విస్తరించేందుకు ఓకే చెప్పింది. ఈ కంపెనీ రాకతో 500 మందికి ఉద్యోగ అవకాశాలు దొరబోతున్నాయి. హెచ్‌సీఏ హెల్త్‌కేర్ అనే సంస్థ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్‌ను హైదారాబాద్‌లో ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ సంస్థ ఇప్పటికే 2024 మార్చిలో ఇంక్యుబేషన్ ఫెసిలిటీని స్టార్ట్ చేసింది. ట్రైజిన్ టెక్నాలజీస్ కంపెనీ హైదరాబాద్‌లో తమ ఏఐకు సంబంధించిన ఇన్నోవేషన్ అండ్ డెలివరీ సెంటర్‌ను ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. వచ్చే మూడేళ్లలో వెయ్యి మందికిపైగా ఉద్యోగులను నియమించుకోనుంది. ఆరు నెలల్లోనే కంపెనీ వర్క్స్ ప్రారంభం కానున్నాయి.

# పాదయాత్రలో ప్రజల గుండె చప్పుడు విన్నా

(మొదటి తరువాయి)

పనులకు భట్టి విక్రమార్క భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. ఎన్నికలకు ముందు తాను ఆదిలాబాద్ జిల్లా పిప్రిలో ప్రారంభించిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర చరిత్రాత్మకమని భట్టి విక్రమార్క అన్నారు. ఈ క్రమంలో పిప్రిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు డిప్యూటీ సీఎం భట్టి శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇక్కడి ప్రజల ఆశీర్వాదంతోనే తాను 32 రోజుల పాటు పాదయాత్ర చేశానని, ప్రజల గుండె చప్పుడు విన్నానని అన్నారు. రాష్ట్ర ప్రజల సమస్యలు తెలుసుకునేందుక గతంలో రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేశాను. గత ఏడాది మార్చి 16న పిప్పిరి నుంచే పీపుల్స్ మార్చ్ ప్రారంభించాను. ఈ ఏడాది మార్చి 16న ఇక్కడే సభ పెట్టాలనుకున్నాం.. కానీ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చింది. ఇవాళ జరిగే సభకు చాలా ప్రత్యేకత ఉంది. ఇక్కడి ప్రజల ఆశీర్వాదం వల్లే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. నియోజకవర్గంలో 3,500 ఇళ్లకు తగ్గకుండా ఏడాదిలో 4.50లక్షల ఇళ్లు నిర్మిస్తున్నాం. ఆరోగ్యశ్రీ కింద ఇచ్చే మొత్తాన్ని రూ.5లక్షల నుంచి రూ.10లక్షలకు పెంచాం అని భట్టి విక్రమార్క అన్నారు. మీ ఆశీర్వాదంతోనే డిప్యూటీ సీఎంను అయ్యానని భట్టి చెప్పారు. పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీలన్నీ గుర్తున్నాయని, వాటిని ఒక్కొక్కటిగా కచ్చితంగా అమలు చేస్తామని చెప్పారు. అప్పుడు చెప్పినట్టుగానే ధరణిని బంగాళాఖాతంలో వేశామని తెలిపారు. ధరణిపై కేబినెట్ సబ్ కమిటీ వేశామని, దానిని సమూలంగా ప్రక్షాళన చేస్తామని వివరించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వెనుకబడిన ప్రాంతం కాదని అన్నారు. ఈ జిల్లాను తాను గుండెల్లో పెట్టి చూసుకుంటానని చెప్పారు. ఆర్థిక ఇబ్బందులున్నా ప్రతి రూపాయిని జాగ్రత్తగా ఖర్చు పెడుతున్నామని,ఆరు గ్యారెంటీల్లో అతి ముఖ్యమైన రుణమాఫీని అమలు చేశామని అన్నారు. నిరుద్యోగులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నామని చెప్పారు. టీజీపీఎస్సీని ప్రక్షాళన చేశామని, 8 నెలల్లో 30 వేల కొలువులు భర్తీ చేశామని, అసెంబ్లీ సాక్షిగా జాబ్ క్యాలెండర్ ను కూడా విడుదల చేశామని వివరించారు. ఆడ బిడ్డలకిచ్చిన మాటకోసం మహిళా తల్లులకు మొదటి రోజునే ఫ్రీ బస్ స్కీం ను ప్రారంభించామని చెప్పారు. త్వరలోనే ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తామని భట్టి చెప్పారు. ఇందు కోసం ఒక్కో ఇంటికి రూ. 5 లక్షలు ఇవ్వనున్నట్టు ఆయన వివరించారు. తుమ్మిడి హెట్టి ప్రాజెక్టు ను నిర్మించి తీరుతామని అన్నారు రూ. 45 కోట్లు వెచ్చించి పిప్రి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంను ప్రారంభిస్తామని వివరించారు. కార్యక్రమంలో స్థానిక నేతలు పలువురు పాల్గొన్నారు.

# చేనేతకు బ్రాండ్ అంబాసిడర్‌గా ఉంటా

(మొదటి తరువాయి)

జీవం పాయాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని అన్నారు. చేనేత వస్త్రాలకు బ్రాండ్ అంబాసిడర్‌గా ఉంటానని గతంలోనే చెప్పానని, చెప్పినట్లే చేనేత వస్త్రాలు ధరిస్తున్నానని వెల్లడించారు. యువత, ఉద్యోగులు కూడా చేనేత వస్త్రాలు ధరించాలని సూచించారు. నేతన్నలు, చేనేత పరిశ్రమకు మా ప్రభుత్వం భరోసా ఇస్తుందని వివరించారు. చేనేత శాఖల్లో సంస్కరణలు తీసుకొచ్చి ఆదుకుంటామని పేర్కొన్నారు. ఏపీలో చేనేత కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపేవరకు అండగా ఉంటామని అన్నారు. వారంలో ఒక్కరోజైనా ప్రజలు చేనేత వస్త్రాలు ధరించాలని పవన్ కల్యాణ్ విజ్ఞప్తి చేశారు. ఏపీలో ఉప్పాడ, మంగళగిరి, చీరాల, పెడన, పొందూరు,



ఎమ్మిగనూరు, వెంకటగిరి... చేనేత వస్త్రాలకు ప్రతీకలుగా ఉన్నాయని తెలిపారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ఆయన చేనేత కార్మికులందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ ఓ ప్రకటన విడుదల చేశారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో చేనేత వస్త్రాలు అనే మాట ప్రజల్లో ఒక భావోద్వేగాన్ని నింపింది. అలాంటి చేనేత రంగానికి జీవంపోయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది. రాష్ట్రంలోని ఎన్.డి.ఏ. ప్రభుత్వం కచ్చితంగా చేనేత పరిశ్రమకు, ఈ రంగంపై ఆధారపడ్డ నేతన్నలకు భరోసా ఇస్తుంది. అదే విధంగా ప్రజలు సైతం ఈ రంగానికి ప్రోత్సాహమివ్వాల్సిన అవసరం ఉంది. కొన్నేళ్ల కిందట నేను చేనేత వస్త్రాలకు బ్రాండ్ అంబాసిడర్‌గా ఉంటాను అని చెప్పాను. ఆ క్రమంలోనే నేత వస్త్రాలను ధరిస్తున్నాను. అదే విధంగా యువత, ఉద్యోగులు వారంలో ఒక రోజైనా చేనేత వస్త్రాలను ధరిస్తే ఈ రంగంపై ఆధారపడ్డవారికి ధీమా కలుగుతుందని అన్నారు.

# నువ్వెప్పుడూ ఛాంపియన్‌వే

(మొదటి తరువాయి)

నిర్వాహకులు 100 గ్రాములు అదనంగా ఉన్నట్లు గుర్తించారు. దీంతో వినేశ్‌పై అనర్హత వేటు వేస్తూ ఒలింపిక్ కమిటీ, రెజ్లింగ్ కమిటీ నిర్ణయం తీసు కున్నాయి. ఫైనల్ పోరులో పసిడి పతకం సాధిస్తుందన్న ఆశల వేళ ఈ వార్త కోట్లాది మంది భారతీయుల హృదయాలను ముక్కలు చేసింది. ఈ క్రమంలోనే అనర్హతపై ప్రధాని మోదీ స్పందిస్తూ వినేశ్‌ను ఓదార్చారు. వినేశ్.. నువ్వు ఛాంపియన్లకే ఛాంపియన్! నీ ప్రతిభ దేశానికి గర్వకారణం. భారతీయులందరికీ నువ్వు స్ఫూర్తిదాయకం. ఈ రోజు నీకు తగిలిన ఎదురుదెబ్బ ఎంతో బాధించింది. దీన్ని వ్యక్తం చేయడానికి నా దగ్గర మాటల్లేవు. కానీ,ఈ బాధ నుంచి బయటపడి నువ్వు బలంగా తిరిగి రాగలవని నేను నమ్ముతున్నా. సవాళ్లను ఎదిరించడం నీ నైజం. నీకు మేమంతా అండగా ఉన్నాం అని మోదీ భరోసానిచ్చారు. తాజా పరిణామాల వేళ భారత ఒలింపిక్ సంఘం అధ్యక్షురాలు పీటీ ఉషతో ప్రధాని మోదీ ఫోన్‌లో మాట్లాడినట్లు తెలుస్తోంది. వినేశ్‌పై అనర్హతకు దారితీసిన పరిస్థితులపై ఆరా తీసిన ప్రధాని.. దీన్ని సవాల్ చేసేందుకు భారత్‌కు ఉన్న అవకాశాల గురించి అడిగి తెలుసుకున్నట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. వినేశ్‌కు ఉపయోగపడుతుందనుకుంటే అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ వద్ద భారత్ నిరసనను బలంగా వ్యక్తపర్చాలని పీటీ ఉషకు సూచించినట్లు సమాచారం.

# దేశంలో ఆందోళన కలిగిస్తున్న కల్తీపాలు

(మొదటి తరువాయి)

నమోదయ్యాయి. ప్రస్తుతం ఇంకా దేశంలో కల్తీ పాల వ్యాపారం కొనసాగుతూనే ఉందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ మంత్రిత్వశాఖ పార్లమెంట్‌లో ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పింది. గడిచిన మూడేళ్లలో యూపీ, కేరళ, తమిళనాడులో ఎక్కువగా కల్తీ పాల విక్రయం కేసులు నమోదైనట్లు పేర్కొంది. 2023-24లో యూపీలో 16వేలకుపైగా నమూనాలను పరిశీలించగా నమూనాలు పాజిటివ్‌గా వచ్చాయి. ఆయా నమూనాలు ప్రమాణాలకు అనుగుణంగా లేవు. తమిళనాడులో 2,200పైగా కేసులు నమోదయ్యాయి. ఇక కేరళలో 1,300 కేసులు రికార్డయ్యాయి. 2022-23, 2021-22 సంవత్సరాల్లోనూ ఈ మూడు రాష్ట్రాల్లోనే అత్యధికంగా కల్తీ పాల కేసులు నమోదయ్యాయి. వీటితో పాటు బిహార్, హర్యానా, మహారాష్ట్ర, రాజస్థాన్, పంజాబ్, మధ్యప్రదేశ్‌లోనూ కల్తీ పాలకు సంబంధించిన కేసులు నమోదవుతున్నాయి. దేశంలోని ఐదు రాష్ట్రాలు మాత్రమే 52 శాతం పాలను ఉత్పత్తి చేస్తున్నాయి. నాబార్డ్ డేటా ప్రకారం.. ఆ రాష్ట్రాల జాబితాలో రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, గుజరాత్, ఆంధ్రప్రదేశ్ ఉన్నాయి. పాల ఉత్పత్తిలో రాజస్థాన్ దేశంలోని ముందువరుసలో ఉన్నది. ఇక్కడ పశుపోషణ ఎక్కువగా ఉండడంతో పాల ఉత్పత్తి సైతం ఎక్కువగా జరుగుతున్నది. 2023 సంవత్సరానికి సంబంధించిన నాబార్డ్ డేటా ప్రకారం.. దేశంలో ఉత్పత్తి అయ్యే మొత్తం పాలలో 15.05శాతం రాజస్థాన్ ఉత్పత్తి చేస్తుంది. ఈ జాబితాలో ఉత్తరప్రదేశ్ రెండో స్థానంలో ఉన్నది. యూపీలో 14.93 శాతం పాల ఉత్పత్తి జరుగుతున్నది. 8.06 శాతం పాల ఉత్పత్తిలో మధ్యప్రదేశ్ మూడో స్థానంలో ఉంది. ఆ తర్వాత గుజరాత్, ఏపీ నాలుగు, ఐదో స్థానాల్లో నిలిచాయి.

# బంగ్లాలో ఆగని హింసాకాండ

(మొదటి తరువాయి)

ఈ విషయంలో ప్రముఖ ఆధ్యాత్మకవేత్త జగ్గీవాసుదేవ్ ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా మాజీ ప్రధాని షేక్ హసీనా పార్టీ అవామీ లీగ్ నేతలకు మృత్యుపాశమైంది. ఆ నేతలను ఆందోళనకారులు వెంటాడి, వేటాడి ఊచకోత కోశారు. దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో ఆ అవామీ లీగ్ నేతల మృతదేహాలు లభ్యమవుతుండటమే అందుకు నిదర్శనంగా కనిపిస్తోంది. స్థానిక మీడియా కథనాల ప్రకారం.. బంగ్లాదేశ్ వ్యాప్తంగా 29 మంది మృతదేహాలను గుర్తించారు. అందులో 20 అవామీ లీగ్ నేతలవేనని మీడియా వెల్లడించింది. సాత్ఖిరా ప్రాంతంలో 10 మంది, కొమిల్లాలో 11 మంది దాడుల్లో ప్రాణాలు కోల్పోయారు. అశోక్తలాలో ఒక మూక మాజీ కౌన్సిలర్ ఎండీ షా ఆలం ఇంటికి నిప్పు పెట్టిందని ఒక ప్రత్యక్ష సాక్షి వెల్లడించారు. దాంట్లో ఐదుగురు టీనేజర్లతో పాటు మొత్తం ఆరుగురు సజీవ దహనమయ్యారు. నటోరె ప్రాంతంలో ఒక ఎంపీ ఇంటికి నిప్పుపెట్టారు. ఆ ఇంట్లోని పలు గదులు, బాల్కనీలు, పైభాగంలో తాజాగా మృతదేహాలు లభ్యమయ్యాయి. ఆదివారం నుంచి తీవ్ర ఆగ్రహంతో ఊగిపోయిన ఆందోళనకారులు అవామీ లీగ్‌తో సంబంధాలు ఉన్నవారిపై విరుచుకుపడ్డారు. వెంటాడి మరీ వారిని ఊచకోత కోశారు. సోమవారం కూడా ఈ హింసాకాండ కొనసాగింది. షేక్ హసీనా ప్రధాని పదవికి రాజీనామా చేశారని తెలియగానే.. ఆమె మద్దతుదారులపై దాడులకు పాల్పడ్డారు.

# బీమా పాలసీలపై గతంలోనూ పన్నులు

(మొదటి తరువాయి)

ఈ క్రమంలో లోక్‌సభలో ఆమె మాట్లాడారు. జీఎస్టీ విధానం అమల్లోకి రాకముందు కూడా బీమా ప్రీమియంలపై పన్ను వసూలు అయ్యేదని నిర్మలా సీతారామన్ గుర్తు చేశారు. ఇదేమీ కొత్త విషయం కాదని, అన్ని రాష్ట్రాల్లో ఇది అమలైందని పేర్కొన్నారు. జీఎస్టీ విధానం అమల్లోకి వచ్చాకా అదే విధానం కొనసాగిందన్నారు. ఇలా వసూలైన జీఎస్టీలో 75 శాతం రాష్ట్రాలకే వెళుతోందని పేర్కొన్నారు. ఇక్కడ ఆందోళన చేస్తున్న వారు ఎప్పుడైనా తమ రాష్ట్రాల్లో దీనిపై చర్చించారా అని ప్రశ్నించారు. ఒకరు లేవనెత్తిన అంశంపై ఏకంగా 200 మంది ఎంపీలు పార్లమెంట్ వేదికగా అదే పల్లవి అందుకున్నారని ఎద్దేవా చేశారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ప్రవేశపెట్టిన బడ్జెట్‌కు సంబంధించిన ఫైనాన్స్ బిల్లు, 2024కు లోక్‌సభ ఆమోదం తెలిపింది. రియల్ ఎస్టేట్ రంగానికి బడ్జెట్‌లో ప్రతిపాదించిన దీర్ఘకాలిక మూలధన లాభాల పన్ను నిబంధనలను ఈ బిల్లులో సవరించారు. పాత, కొత్త విధానంలో ఏది ప్రయోజనకరమమైతే అది ఎంచుకునే వెసులుబాటు కల్పించారు. 2024-25 బడ్జెట్‌లో 20 శాతంగా ఉన్న ఎల్‌టీసీజీని 12.5 శాతానికి తగ్గించిన సంగతి తెలిసిందే. అదే సమయంలో ద్రవ్యోల్బణ సూచీ సర్దుబాటును తొలగించారు. రియల్ ఎస్టేట్ రంగం నుంచి వ్యతిరేకత వ్యక్తమైన వేళ.. ÷నాన్స్ బిల్లులో ఆ మేర సవరణలు చేశారు. మొత్తం 45 సవరణలతో మూజువాణి ఓటుతో బిల్లు లోక్‌సభ ఆమోదం పొందింది. తదుపరి రాజ్యసభలో దీనిపై చర్చిస్తారు. రాజ్యాంగం ప్రకారం.. ద్రవ్య బిల్లులను తిరస్కరించే అధికారం ఎగువ సభకు లేదు. కాబట్టి బిల్లు ఆమోదం పొందడం లాంఛనం కానుంది.

# జిల్లాస్థాయి విలీన విద్య ఉపాధ్యాయుల సమావేశం

-పాల్గొన్న జిల్లా సమన్వయకర్త యుగంధర్



**వనపర్తి ఆగస్టు 7 (చైతన్య గళం):**
వనపర్తి జిల్లా కేంద్రంలోని మండల వనరుల కేంద్రం (MRC) లో జిల్లా స్థాయి విలీన విద్యా ఉపాధ్యాయుల (IERP) సమావేశం జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా సమన్వయకర్త యుగంధర్ గారు మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల పిల్లల సర్వేలో గుర్తించిన పిల్లలను భవిత కేంద్రాలలో చేర్పించాలని తిరిగి వీరిని 2 సంవత్సరాలలో సాధారణ పాఠశాలల్లో చేర్పించాలని తెలియజేశారు. వీరికి ESCORT, TRANSPORT Allowance, Girls stipend ప్రభుత్వం ద్వారా అందిస్తున్నామని, ప్రతి వారం ఇంటివద్ద విద్య, ఫిజియో థెరపీ, స్పీచ్ థెరపీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. భవిత కేంద్రాల ద్వారా నిర్వహిస్తున్న కార్యక్రమాలను జిల్లా, మండల విద్యాశాఖ అధికారులు మానిటరింగ్ చేస్తారని అన్నారు. అవసరమైన విద్యార్థులకు minor corrective iesచెయిస్తున్నామని తెలియజేశారు. సహిత విద్యకు సంబంధించిన కార్యక్రమాల వివరాలను Shagun Web Portal లో Photos, Videos, Success Stories పొందుపర్చాలని, CwSN విద్యార్థుల వివరాలను UDISE+ Webportal లో నమోదు చేయాలని చెప్పారు. ఈ నెల 20 వ తేదిన జరగబోయే ఉచిత ఉపకరణాల నిర్ధారణ పరీక్షల శిబిరానికి ఉపకరణాలు అవసరమైన విద్యార్థులను గుర్తించి అవసరమైన ధృవీకరణ పత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని తెలియజేశారు. MEOజయరాములు గారు మాట్లాడుతూ IERPలు చేస్తున్న సేవలు చాలా గొప్పవని, మనం చేసే సేవ వలన పిల్లవాడితో పాటు వారి తల్లిదండ్రులు కూడా చాలా సంతోషపడతారని అన్నారు. MEO జయశంకర్ గారు మాట్లాడుతూ విద్యాశాఖలో IERP ల పాత్ర చాల కిలకమైనదని, అంకితభావంతో పని చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో Meo లు జయశంకర్, జయరాములు , అన్ని మండలాల IERP లు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**కడ్తల్ ఆగస్టు 7 (చైతన్య గళం):**
కడ్తల్ మండల పరిధిలోని మైసిగండి గ్రామ సమీపంలోని ఓ రిసార్ట్ లో చంద్రధన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2010-11 ఎస్ఎస్ సీ బ్యాచ్ విద్యార్థుల ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఒకే పాఠశాలలో చదువుకున్న 40 మంది పూర్వ విద్యార్థులంతా,13 సంవత్సరాల తర్వాత సమ్మేళనంలో ఒక చోట కలుసుకున్నారు. ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా ఒక చోట చేరి తమ అనుభవాలను, చిన్న నాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ, ఆనందంగా గడిపారు. రానున్న రోజుల్లో తాము చదువుకున్న పాఠశాల అభివృద్ధికి తోడ్పాటునందించాలని తీర్మాణించుకున్నారు. ఈ కార్యక్రమంలో విజయ్, హరీశ్ వెంకటేశ్ గౌడ్, విక్రమ్, వెంకటేశ్, గిరి, శ్వేత, మౌనిక, సరస్వతి, మాధవి,శ్రీలత,లావణ్య,భాగ్య, నాజీయా,అరుణ, శ్రావణి, కవిత, సరిత, మమత, జ్యోతి, మధు, మహేశ్, శ్రీను, శివ, గణేశ్, కుమార్, రవి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన నిరంజన్ రెడ్డి



**కొత్తకోట ఆగస్టు 7 (చైతన్య గళం):**
కొత్తకోట మండలం కనిమెట్ట గ్రామ బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు రంగారెడ్డి మనవడి జన్మదిన వేడుకలలో పాల్గొన్న మాజీమంత్రి నిరంజన్ రెడ్డి చిన్నారిని ఆశీర్వదించారు.

**దశదిన ఖర్మ లో పాల్గొన్న మాజీమంత్రి**

గోపాల్ పేట నమస్తే తెలంగాణ విలేఖరి రాధాకృష్ణ తండ్రి రిటైర్డ్ ఫారెస్ట్ S.O జనంపల్లి.గోపాల్ రెడ్డి దశదిన ఖర్మ బుధవారం పొలికేపాడు గ్రామములో జరిగింది.ఈ కార్యక్రమములో పాల్గొన్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి వారి కుటుంబసభ్యులను పరామర్శించారు.

## రాష్ట్ర స్థాయి అథ్లెటిక్సులో మెరిసిన మోజెర్ల ఉద్యాన కళాశాల విద్యార్థులు



**వనపర్తి ఆగస్టు 7 (చైతన్య గళం):**
జావిలిన్ డే సందర్భంగా హైదరాబాద్ సరూర్నగర్ స్టేడియంలో నిర్వహించినటువంటి రాష్ట్రస్థాయి క్రీడలలో మోజర్ల ఉద్యాన కళాశాల విద్యార్థిని సంతోష బాలికల 100 మీటర్ల రన్నింగ్ పోటీలలో వెండి పథకాన్ని సాధించింది. క్రీడలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పి. సైదయ్య ప్రశంసించారు. సంతోష పథకం సాధించడం పట్ల కాలేజీ విద్యార్థిని విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

## ఆకుతోటపల్లి లో మొక్కలు నాటిన కలెక్టర్



**ఆమనగల్లు ఆగస్టు 7 (చైతన్య గళం):**
పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలని జిల్లా కలెక్టర్ శశాంక్ పేర్కొన్నారు. పచ్చదనం పచ్చదనం లో భాగంగా బుధవారము ఆయన ఎంపీడీవో మాధురి వివిధ శాఖల అధికారులతో కలిసి ఆమనగల్లు మండల పరిధి ఆకుతోటపల్లి కోనాపూర్ గ్రామాలలో పర్యటించారు.ఆకుతోటపల్లి గ్రామంలో పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలను నాటారు. అనంతరం కోనాపూర్ గ్రామంలో అంగన్వాడి సెంటర్, ప్రాథమిక ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడి సెంటర్ టీచర్ పోస్ట్ ఖాళీగా ఉందని గ్రహించి ఎందుకు నియమించలేదని సిడిపిఓను ప్రశ్నించారు. అంగన్వాడి సెంటర్ లో విద్యార్థుల సంఖ్యను పెంచాలని , నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు, ఎమ్మార్వో లలిత, ఎంఈఓ సర్దార్ నాయక్, వ్యవసాయ సంచాలకులు సుజాత, ఏవో అరుణ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## నా అన్న తమ్ముళ్లకు అక్కా చెల్లెళ్ళకి నా శిరస్సు వంచి నమస్కారం తెలియజేస్తున్నాను




**తలకొండపల్లి ఆగస్టు 7 (చైతన్య గళం):**
ఒక సాధారణ మధ్య తరగతి కుటుంబం లో పుట్టి, నేడు యువజన కాంగ్రెస్ తలకొండపల్లి మండలం అధ్యక్ష పదవి పోటీ చేసే స్థాయి వరకు వచ్చాను అంటే అది మీ యొక్క ప్రేమ, అప్యాయత, ఆశీర్వాదాల వల్లనే అని గుర్తు చేసుకుంటూ. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరిగే యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో నేను మీ అన్న గా ,తమ్ముడిగా తలకొండపల్లి మండలం యువజన అధ్యక్షుడిగా పోటీ చేస్తున్నాను,కావున మీరు నన్ను ఆశీర్వదించి నన్ను గెలిపిస్తారని మిమ్మల్ని మనస్పూర్తిగా వేడుకుంటున్నాను, ఈ ఎన్నికలు ఎవరు మొబైల్ ఫోన్లో వారు వేయవచ్చు. మొబైల్ ఫోన్లో with iyc అనే అప్లికేషన్ ను ప్లే స్టోర్ ద్వారా డౌన్లోడ్ చేసుకుని దానిలోనుండి మీ డీటైల్స్ నింపిన తర్వాత ఎలెక్షన్ అనే మొడ్యూల్ లో వెళితే మండల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి అధ్యక్షుడి వరకు 6 మందికి మీరు ఓటు వేసి అవకాశం ఉంటుంది కాబట్టి మీరు నన్ను ఆశీర్వదించి నాకు ఓటు వేయండి. ఈ ప్రక్రియ ఆగస్టు 10 వ తేది నుండి సెప్టెంబర్ 10వ తేది వరకు ఉంటుంది.ఈ ఎలక్షన్ లో ఓటు వెయ్యడానికి గల అర్హత 18 నుండి 35 సంవత్సరములు నిండిన ప్రతి యువతి యువకులు ఓటు వేయవచ్చు.కావున మీరు మరియు మీ కుటుంబ సభ్యులందరూ నాకు ఓటు వేసి సపోర్ట్ చేయగలరు మీ ఇంద్రకంటి శివ కుమార్ యువజన కాంగ్రెస్ తలకొండపల్లి మండలం అధ్యక్ష అభ్యర్థి.

## అగ్గిపెట్టెలో ఇమిడిపోయే పట్టుచీరలు నేసిన ఘన చరిత్ర చేనేతలది.



**అమనగల్ ఆగస్టు 7 (చైతన్య గళం):**
జాతీయ చేనేత దినోత్సవం పురస్కరించుకొని బుధవారం ఆమన్ గల్ మండల కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శశాంక ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చేనేత రంగాన్ని ప్రోత్సహించేందుకు, చేనేత కార్మికులకు ప్రభుత్వం చేయూతనందించి వారి ఆర్థికాభివృద్ధికి తోడ్పాటును అందిస్తున్నదని జిల్లా కలెక్టర్ శశాంక తెలిపారు. 1908లో స్వదేశీ ఉద్యమాన్ని స్మరించుకోవాలనే ఉద్దేశంతో ఆగస్టు 7వ తేదీని జాతీయ చేనేత దినోత్సవం జరుపుకుంటున్నామని అన్నారు. భారతీయ సంస్కృతికి చేనేతకు దగ్గర సంబంధముందని అన్నారు. మన సంస్కృతి మరుగునపడకుండా కపడుకోవాల్సిన బాధ్యత మానందరిపైన ఉందని అన్నారు. మన నిత్య జీవితంలో చేతితో నేసిన వస్తువులకు ప్రాధాన్యత నివ్వడం జరగుతుందన్నారు. చేనేత వస్తువులు ఆదరణ తగ్గకుండా వారికి ప్రోత్సాహాన్ని అందించి రాబోయే తరానికి చేనేత వస్తువుల వినియోగంపై మక్కువను పేంపొందించడమే చేనేత రంగానికి ఇచ్చే గొప్ప బహుమానమని తెలిపారు. చేనేత దినోత్సవాన్ని ప్రభుత్వపరంగా జరుపుకొని వారిని సత్కరించడం, ఘనంగా జరుపుకోవడం చేనేత కార్మికులను గౌరవించడం మన బాధ్యత అన్నారు. రంగారెడ్డి జిల్లాలోని చేనేత కార్మికులను జిల్లా యంత్రాంగం వారిని ఆర్థికంగా అభివృద్ధి కోసం పాటు పడుతుందని, వారు ఆర్థికంగా, సామాజికంగా ఎదగడానికి పూర్తి సహాయ సహకారం అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో కల్వకుర్తి శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సురేష్ మోహన్, జిల్లా విద్యాశాఖ అధికారి సుశీందర్ రావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో చేనేత కార్మికులకు సన్మానం



**వనపర్తి ఆగస్టు 7 (చైతన్య గళం):**
వనపర్తి జిల్లా భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో అమరచింత చేనేత కార్మికులకు చేనేత కార్మికుల దినోత్సవం సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు అశ్విని రాధ, స్టేట్ కోశాధికారి జ్యోతి రమణ, స్టేట్ కార్యదర్శి అలివేలమ్మ, జిల్లా ఉపాధ్యక్షురాలు అర్చన, జిల్లా కార్యదర్శి బండి పుష్ప, వనపర్తి పట్టణ అధ్యక్షురాలు ఆవుల కవిత, అమరచింత అధ్యక్షురాలు విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి డి ఐ ఈ ఓ గా అంజయ్య




**వనపర్తి ఆగస్టు 7 (చైతన్య గళం):**
వనపర్తి జిల్లా గోపాల్ పేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గా పనిచేస్తున్న A.అంజయ్య ను DIEO గా నియమిస్తూ ఇంటర్ విద్య డైరెక్టర్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇంత వరకు DIEO పనిచేస్తున్న శ్రీమతి కె రాధను జడ్చర్ల బాలికల జూనియర్ కళాశాలకు బదిలీ చేశారు. బుధవారం DIEO గా బాధ్యతలు చేపట్టిన అంజయ్య ను కార్యాలయ సిబ్బంది ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ నరేష్, సీనియర్ అసిస్టెంట్ రమేష్ బాబు జూనియర్ అసిస్టెంట్ ఆనందం, టైపిస్ట్ శివకుమార్, రికార్డు అసిస్టెంట్ అబ్దుల్ సమీ, బాలరాజు గార్లు పాల్గొన్నారు.

## సిటీ బస్సును ప్రారంభించిన వనపర్తి ఎమ్మెల్యే



**వనపర్తి ఆగస్టు 7 (చైతన్య గళం):**
వనపర్తి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ నుండి గోపాల్పేట్ మండల కేంద్రం వరకు ఏర్పాటుచేసిన బస్సు సౌకర్యమును వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ప్రారంభించారు. ప్రధాన కళాశాలలు మరియు పాఠశాలలు ఈ మార్గంలో ఉన్నందున రవాణా సౌకర్యం లేక విద్యార్థులు, ప్రజలు పడే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక చొరవ తీసుకొని సిటీ బస్సును ప్రారంభించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. నేటి నుండి విద్యార్థుల, ప్రజల ఇబ్బందులు తీరనున్నాయని అన్నారు.

# హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

**-బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ**



**వనపర్తి ఆగస్టు 7 (చైతన్య గళం):** బీజేపీ జాతీయ అధ్యక్షులు జగత్ ప్రకాష్ నడ్డా గారి ఆదేశాల మేరకు ఈరోజు జిల్లా కన్వీనర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్త కాపు మాధవరెడ్డి అధ్యక్షతన హర్ ఘర్ తీరంగా సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ మాట్లాడుతూ జాతీయ పార్టీ సూచన మేరకు 1.ఆగస్టు 10,11 తేదీలలో స్వాతంత్ర సమరయోధుల విగ్రహాలకు, స్మారక చిహ్నాలు చుట్టూ పరిశుభ్రత కార్యక్రమం అమరవీరుల స్మారక చిహ్నాల వద్ద ప పుష్పాంజలి ఘటించాలని .11-13 తేదీలలో ప్రతి మండలం, మున్సిపాలిటీలలో అసెంబ్లీ స్థాయి తిరంగా యాత్ర యువమోర్చా ఆధ్వర్యంలో నిర్వాణ ఆగస్టు 12 జిల్లా కేంద్రంలో మహిళా మోర్చా ఆధ్వర్యంలో స్కూటీ ర్యాలీ 13 నుండి 15 వరకు ప్రతి కార్యకర్త ప్రతి ఇల్లు భవనం సందర్శిన, అత్యధిక సంఖ్యలో పిల్లలు పాల్గొని జాతీయ సమైక్య భావన పెంపొందించేలా ఆగస్టు 13 తిరంగా ఉత్సవం ప్రతి జిల్లా కేంద్రంలో ప్రముఖ ప్రదేశంలో ప్రముఖులను ఒకచోట చేర్చి సామూహికంగా జాతీయ గీతాలాపన ఆగస్టు 14న విభజన గాయాల స్మారక దినం సందర్భంగా జిల్లా కేంద్రంలో హాల్ మీటింగ్ నిర్వహించి దేశ విభజన చీకటి అధ్యాయాన్ని స్మరించుకోవాలి ఆగస్టు 15న ప్రతి మండలంలో ప్రతి బూతులో జరిగే జెండా వందన కార్యక్రమంలో ప్రతి బిజెపి కార్యకర్త తప్పక పాల్గొనాలని ఆజాదిక అమృత మహోత్సవాలు జరుగుతున్న శుభ సందర్భం వేల ప్రతి బూత్ స్థాయి కార్యకర్త పాల్గొని హర్ ఘర్ తీరంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఆర్ లోకనాథ్ రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబ్బిరెడ్డి వెంకట్ రెడ్డి ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బీ శ్రీశైలం ఓబీసీ మోర్చా రాష్ట్ర కోఆర్డినేటర్ చిత్తారి ప్రభాకర్ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీమతి సుమిత్రమ్మ ఆర్. వెంకటేశ్వర్ రెడ్డి కోశాధికారి బాసెట్టి శ్రీను యువ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కదిరే మధు రాసమోని సాయిరాం అధికార ప్రతినిధి మీడియా ఇన్చార్జి పెద్దిరాజు జిల్లా కార్యదర్శి రామ్మోహన్ ముప్పూరి చెన్నయ్య మోర్చాల అధ్యక్షులు దాబా శ్రీనివాస్ రెడ్డి రవి నాయక్ గంధం ప్రవీణ్ కుమార్ రాజశేఖర్ గౌడ్ ఎండి ఖలీల్ మండలాల అధ్యక్షులు బస్సు రాము సంద వెంకటేష్ విష్ణువర్ధన్ నారాయణ ఆంజనేయులు తిరుపతి రెడ్డి విజయసాగర్ ఎద్దుల రాజు వెంకటేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కేటీ ఆర్ కాలేశ్వరం ప్రాజెక్టులో హరీష్ రావు లిక్కర్ స్కాం గురించి తెలిసిందే



**అచ్చంపేట ఆగస్టు 7 (చైతన్య గళం):** ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ టీఆర్ఎస్ పార్టీలోకి రాకముందు చాలా గౌరవం ఉండే టిఆర్ఎస్ పార్టీలోకి వెళ్లిన తర్వాత మొత్తం కేసీఆర్ మాట్లాడినట్టుగానే తప్పుడు మాటలు మాట్లాడుతున్నారు హరీష్ రావు మాట్లాడినట్టుగా తప్పుడు విధానాన్ని చెబుతున్నారు కేటీఆర్ మాట్లాడినట్టుగా ఇష్టం వచ్చినట్టుగా మాట్లాడుతున్నారు వాస్తవాలు మీకు ఎంత తెలుసు నాకు తెలియదు కానీ తెలంగాణ రాష్ట్రాన్ని సర్వనాశనం చేసినా ఘనత కేసిఆర్ కి దక్కింది ఐటీ రంగంలో కేటీ ఆర్ కాలేశ్వరం ప్రాజెక్టులో హరీష్ రావు లిక్కర్ స్కాం గురించి తెలిసిందే మొత్తం తెలంగాణ రాష్ట్రాన్ని దొబ్బేసిన ఘనత కేటీఆర్ కి కేసీఆర్ కి దక్కింది తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి పోయిన మీ పార్టీ మీరు మాట్లాడడం సరికాదు అన్న కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ప్రజల ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ కాంగ్రెస్ పార్టీ అంటేనే నిష్పక్షపాతంగా అందరికీ న్యాయం చేసే విధంగా ఉంటుంది అన్నగారు తెలంగాణ రాష్ట్రంలో మంచి పరిపాలన అందిస్తున్న కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో మంచి పరిపాలన ఇస్తున్నారు అన్నగారు మీరు మాట్లాడే విధానం అసలు బాగోలేదు కేసీఆర్ మాట్లాడమంటే మాట్లాడుతున్నట్టుగానే ఉంది మహబూబ్ అలీ కాంగ్రెస్ పార్టీ ఐఎన్టీయూసీ తాలూకా అధ్యక్షులు అచ్చంపేట

## బస్సులు పున: ప్రాంభించాలని ఇబ్రహీంపట్నం డిప్యూటీ డిపో మేనేజర్ కు వినతిపత్రం



**యాచారం ఆగస్టు 7 (చైతన్య గళం):** కరోనా నుంచి గ్రామీణ ప్రాంతాలకూ రద్దు చేసిన బస్సులు పున: ప్రాంభించాలని. మూడు రోజులుగా తటిపర్తి ఉమేన్స్ కాలేజ్ పోవు బస్సు ఇబ్రహీంపట్నం వరకు నడుపుతున్నారు. ఆ బస్సు తటిపర్తి- ఉమేన్స్ కాలేజ్, తటిపర్తి వరకు పున : ప్రారంభించాలని ఇబ్రహీంపట్నం ఆర్టీసీ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా మల్కిజ్ గూడ మాజీ ఉప సర్పంచ్ నరేష్ , పిఆర్జి ఫౌండేషన్ అధ్యక్షులు ప్రొద్దుటూరి. రవిందర్ గుప్త మాట్లాడుతూ గతంలో యాచారం కందుకుర్, మరియు ఇబ్రహీంపట్నం తటిపర్తి గ్రామానికి వచ్చే 7AM 12, 2:45PM, 4:30PM మీర్ ఖాన్ పేట , మేడిపల్లి నైట్ హాల్ట్ బస్సు లు పున: ప్రారంభించాలి. గ్రామీణ ప్రాంతాలకూ వచ్చే బస్సులు రద్దు చేసి మాల్ హైదరాబాద్ నడుపుతున్నారు. కావున బస్సులు నడపాలని కోరారు.

## మైసిగండి ఆశ్రమ పాఠశాలలో మొక్కలు నాటిన శ్రీనివాస్ గౌడ్

**-మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత టీపీసిసి సభ్యులు శ్రీనివాస్ గౌడ్**



**కడ్తల్ ఆగస్టు 7 (చైతన్య గళం):** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు... మొక్కలు నాటడం జరిగిందిని తెలిపారు. ఈ కార్యక్రమానికి కడ్తల్ మాజీ ఎంపీపీ కమ్లి మోత్యానాయక్ ,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు హీరాసింగ్ , మాజీ వార్డు సభ్యులు తులసీ రామ్ , సీతారాం నరేష్ ,చందు , రమేష్ , సుధీర్ బాబు , వినోద్ , మైసిగండి స్పెషల్ ఆఫీసర్ శ్రీలత , గ్రామ కార్యదర్శి జంగయ్య గౌడ్ , ఫీల్డ్ అసిస్టెంట్ శీను నాయక్ , వార్డెన్ బాలరాజ్ కడ్తల్ మండల ఆఫీసర్లు మరియు మైసిగండి యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏపూరి సోమన్న కి పురస్కారం

**-ముఖ్య అతిథిగా హాజరై పురస్కారం అందజేసిన పీసిసి ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ ఉప్పల శ్రీనివాస్ గుప్త**




**హైదరాబాద్ ఆగస్టు 7 (చైతన్య గళం):** కళాకారులను ఆదరించాలి అని టీపీసిసి ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు.బుధవారం త్యాగరాయ గానసభ చిక్కడపల్లిలో ఎస్ ఎల్ పి ప్రజా సేవలో మేము సైతం చారిటబుల్ ట్రస్ట్ లక్ష్మి ప్రసన్న ఆధ్వర్యంలో జరిగిన కళాకార్ మరియు సేవా రత్న పురస్కారాలు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజా యుద్ధ నౌక గాయకుడు ఏపూరి సోమన్నకి అవార్డు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక చైర్మన్ ప్రముఖ గాయని లక్ష్మీ ప్రసన్న మరియు కటకం శ్రీనివాస్ , వి.అంజయ్య స్వామి సంతోష్,ఎల్వి కుమార్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## లింగాల బిక్షపతి గౌడ్ కి ఘన నివాళి



**హైదరాబాద్ ఆగస్టు 7 (చైతన్య గళం):** రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు లింగాల బిక్షపతి గౌడ్ దశదిన కర్మకు హాజరై భిక్షపతి గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించిన టీపీసిసి ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త ఈ కార్యక్రమంలో అంజన్ గౌడ్, లింగాల నాగేశ్వర్ గౌడ్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 10 వేంకటేశ్వరస్వామి దేవస్థానం ముఖద్వారం ప్రారంభం



**తలకొండపల్లి ఆగస్టు 7 (చైతన్య గళం):** దేవుని పడకల్ లో ఈ నెల 10 తేదీన ప్రారంభానికి ముస్తాబైన వేంకటేశ్వరస్వామి దేవస్థాన ముఖద్వారం పనులను ముఖద్వారా దాత తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి పరిశీలించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాల్యమిత్రుడి ఆరోగ్యం కోసం క్లాస్ మేట్స్

**-హాస్పిటల్ ఖర్చుల కోసం 20వేలు అందజేసిన మిత్రులు**



**హైదారాబాద్,ఆగస్టు 7 (చైతన్య గళం):** సర్వేల్ గ్రామ నివాసి సంఘరి నర్సింహా గత కొన్ని రోజులుగా ఆరోగ్యం బాగ లేక వనస్థలిపురం సహారా రోడ్డు లో ప్రసిద్ధి హాస్పిటల్ లో చేరడం జరిగింది. విషయం తెలవగానే మన మాజీ కబడ్డీ క్రీడాకారుడు కట్కూరి వెంకటేశ్ వాళ్ళ మిత్రబృందానికి బాలగోని వెంకటేశ్ గౌడ్ కు తెలియ పరచడం జరిగింది. వెను వెంటనే వాళ్ల చిన్న నాటి మిత్రులు యాదాద్రి జిల్లా నారాయణ్ పూర్ మండలం సర్వేలు ప్రభుత్వ పాఠశాలలో 10 వ తరగతి చదువుకున్న (1988-99 బ్యాచ్) వారు స్నేహితుని ఆరోగ్యం మెరుగవ్వాలని అందుకోసం తాము మనోధైర్యాన్ని తెలియజేస్తూ బాలగొని వెంకటేశ్ గౌడ్ పి. కృష్ణ, నూనె శ్రీనివాస్, వీరమళ్ళ ప్రభాకర్ మిత్రులు0దరు వెళ్ళి పరామర్శించి తమ వంతు ఆర్థిక సహాయం సహకారం గా 25,001 (ఇరవై ఐదు వేల ఒక్క రూపాయి)ఆర్థిక సహాయ సహకారాలు అందివ్వడము జరిగింది. తమ మిత్రుడు నర్సింహా అతి త్వరలో కోలుకోవాలని కోరుకుంటున్నాము అని తెలిపారు.